

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 28 ఫిబ్రవరి 2025






## పవన్ కళ్యాణ్ పై దువ్వాడ వాఖ్యలను ఖండించిన డా. పసుపులేటి

శతఘ్ని న్యూస్: తిరుపతి: అసెంబ్లీకి హాజరు కాకుండా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై వైస్సార్సీపీ దువ్వాడ శ్రీనివాస్ చేసిన అనుచిత వాఖ్యలను తిరుపతి ప్రెస్ క్లబ్ నందు ఖండించిన జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్. ప్రెస్ మీట్ లో పాల్గొన్న తిరుపతి పట్టణ అధ్యక్షుడు రాజా రెడ్డి, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు ఆకేపాటి సుభాషిణి, జనసేన పార్టీ తిరుపతి వైస్ ప్రెసిడెంట్ ఆనంద్, తిరుపతి జిల్లా సెక్రటరీ హేమ కుమార్ పాల్గొన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం




శుక్రవారం, 28 ఫిబ్రవరి 2025

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన రెడ్డి అప్పల నాయుడు



శతఘ్ని న్యూస్: ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఏలూరు నియోజకవర్గంలోని 35, 40వ డివిజన్ 12 పంపులు సెంటర్లోని గాంధీనగర్ కొనత పాఠశాలలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియను ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు పరిశీలించారు.. వికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.. అర్హులైన పట్టబద్రులందరూ ఈ ఎన్నికల్లో తమ ఓటును వినియోగించుకోవాలని రెడ్డి అప్పలనాయుడు విజ్ఞప్తి చేశారు.. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టా బదులు తమ హోటల్ హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కూటమి అభ్యర్థి పేరాభత్తో రాజశేఖర్ గారికి మీ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.. అనంతరం సెయింట్ జేవియర్ బాయ్స్ కాన్వెంట్, ఏఆర్డిజికే స్కూల్, పిడిబిటి జూనియర్ కళాశాల, కోటదిబ్బలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల తో పాటు ఏలూరులోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు.. ఓటింగ్ జరుగుతున్న తీరును పరిశీలించి, అక్కడి ఓటర్లతో స్వయంగా మాట్లాడి, పట్టబద్దులైన ఓటర్లందరినీ ఈ ఎన్నికల్లో భాగస్వాములను చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.. ఓటు ద్వారానే చైతన్యవంతమైన సమాజ నిర్మాణానికి బాటలు వేయాలని పట్టబద్రులకు ఆయన సూచించారు.. ఆయన వెంట జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగర ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కార్యదర్శి ఎట్రించి ధర్మేంద్ర, మీడియా ఇంచార్జీ జనసేన రవి, 2 టౌన్ మహిళ ప్రెసిడెంట్ జొన్నలగడ్డ సుజాత, నాయకులు గొడవర్తి నవీన్,వాసు నాయుడు, కొండేటి రమేష్, బుద్ధా నాగేశ్వరరావు, రామ్ లక్ష్మణ్, వీర మహిళలు యడ్లపల్లి మమతా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎలక్షన్ కి కృషిచేసిన కొవ్వూరు జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: కొవ్వూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు తమ సేవకై కూటమి విజయానికి పీటమే లక్ష్యంగా జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పేరాబత్తుల రాజశేఖరం విజయం కోసం కొవ్వూరు పట్టణంలోని 299/300/301/302 బూత్ ల వద్ద జనసేన పార్టీ కొవ్వూరు మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు, జనసేన పార్టీ కొవ్వూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు గంగుమల్ల స్వామి, జనసేన పార్టీ కొవ్వూరు టౌన్ నాయకులు పోలిశెట్టి శివ, జనసేన పార్టీ కొవ్వూరు మండల సంయుక్త కార్యదర్శి కాపకాయల సతీష్, కొవ్వూరు జనసేన పార్టీ సీనియర్ నాయకులు అచ్యుతరాయుడు, జనసేన పార్టీ కొవ్వూరు మండలం వేములూరు గ్రామ అధ్యక్షుడు మజ్జి శేఖర్, జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ మెంబర్ మాణిక్ రెడ్డి, తేజ మరియు జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, ఎమ్మెల్సీ ఎలక్షన్స్ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎలక్షన్ కి కృషిచేసిన రంపచోడవరం జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: రంపచోడవరం నియోజవర్గం కూటమి ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి, విజయ భాస్కర్ ఆదేశాల మేరకు అడ్డతీగల మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బుర్లె హరిబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరివేక్షణ ఓటర్లకు సమాచారాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కూటమి నాయకులు జర్త వెంకటరమణారెడ్డి, ఎడ్ల శ్రీనివాస్, బాలయోగి, పుడిగి ఆదిలక్ష్మి, ఆనంద్ రావు, రాంకీ, వరలక్ష్మి, కుప్పాల జయరాం, పొడుగు సాయి, వెంకటేష్, అప్పాజీ, సత్యనారాయణ భారతి, స్వప్న కుమారి, బాపనమ్మ, సాగరు, రాజా, మరియు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని నిర్వహించిన అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్



శతఘ్ని న్యూస్: విజయనగరం: అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నెలవారీ సేవా కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఉదయం 42వ డివిజన్, కామాక్షి నగర్ మెయిన్ రోడ్ లో ఉన్న శ్రీ లక్ష్మి గణపతి ఆలయంలో క్వీన్స్ ఎన్.ఆర్.ఐ. హాస్పిటల్ వారి సౌజన్యంతో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు) మాట్లాడుతూ నెలవారీ చేసే సేవాకార్యక్రమాల్లో భాగంగా శిబిరాన్ని నిర్వహించామని, ఈ శిబిరానికి మంచి స్పందన లభించిందని, స్థానిక ప్రజలు వినియోగించుకున్నారని, ఆరోగ్యమే మహాభాగ్య మనే నినాదంతో పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తితో కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. క్వీన్స్ ఎన్.ఆర్.ఐ, హాస్పిటల్ సిబ్బంది, వైద్యులు మోహనరావు, ప్రసాద్, లిఖిత వైద్యసేవలందించిన ఈ శిబిరంలో విచ్చేసిన కాలనీ వాసులకు బీపి, షుగర్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ పెద్దలు కోట్ల సత్యనారాయణ, జి. సూర్యప్రకాశరావు, శ్రీను పవన్ పాల్గొన్నారు.

## దువ్వాడా నోరు అదుపులో పెట్టుకో ఖబడ్దార్

★జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం మార్కండేయబాబు



శతఘ్ని న్యూస్: అరండాల్ పేటలో జనసేన పార్టీ కార్యదర్శి ఆఫీసులో జరిగిన సమావేశంలో జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం మార్కండేయబాబు మాట్లాడుతూ వైసిపి ఎంఎల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఆరోపించిన నెలకు రూ. 50 కోట్ల ముడుపులను దమ్ముంటే నిరూపించకపోతే జనసైనికులు, వీర మహిళలు నీకు తగిన బుద్ధి చెబుతారు.. అని మార్కండేయ బాబు హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ఒక యోగిలా నిబద్ధతతో పనిచేసుకుంటూ వెళ్తుంటే ఓర్చుకోలేక గ్రామ సింహాలు మాదిరిగా ప్రతిఒక్కరూ మొరగడం అలవాటు పడ్డారు అని మార్కండేయ బాబు అన్నారు. ప్రజలకు సంక్షేమాన్ని, గ్రామ స్వరాజ్యం అందించేది కూటమి ప్రభుత్వం మాత్రమేనని మార్కండేయ బాబు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ రెడ్డి ప్రభుత్వం చేసిన అప్పులను తీరుస్తూ ప్రజాసంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడి పని చేయడం వల్ల ప్రజలకు చేరువ అవుతుంటే ఓర్చుకోలేక ఇలాంటి చౌకబారు విమర్శలు చేయడమా అంటూ మార్కండేయ బాబు ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అడ్డదిడ్డంగా దోచుకున్నారు కాబట్టి ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేసారు. ఇంకా బుద్ధి లేకుండా హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగుపెడతాను అప్పటిదాకా శవం కనపడితే శవయాత్ర, జైల్లో ఉంటే జైలు యాత్ర చేస్తూ బెంగుళూరులో విడిది చేసే సమయంలో దువ్వాడ లాంటి ఊర కుక్కలు పవన్ కళ్యాణ్ గారిని విమర్శలు చేస్తూ ఉనికిని కాపాడుకోవడం సిగ్గు చేటు అని మార్కండేయ బాబు అన్నారు. ఇలాగే నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ఉంటే దువ్వాడను రోడ్ల మీద తిరగనివ్వం అని మార్కండేయ బాబు హెచ్చరించారు.

వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తీరును రాష్ట్ర ప్రజలు గ్రహిస్తూనే ఉన్నారని నగర జనసేనపార్టీ ఉపాధ్యక్షుడు చింతా రేణుకారాజు అన్నారు. డిప్యూటీ సీయం పవన్ కళ్యాణ్ గారిపై, కూటమి ప్రభుత్వంపై దువ్వాడ చేసిన మాటలకు క్షమాపణ చెప్పాలని రేణుకా రాజు డిమాండ్ చేశారు. యూట్యూబ్ లో రీల్స్ చేసుకుంటూ సభ్యసమాజం తలదించుకునేలా చేసే నీకెందుకు రాజకీయాలంటూ రేణుకా రాజు ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో నగర ప్రధాన కార్యదర్శి సూరిశెట్టిఉపేంద్ర, 48వ డివిజన్ అధ్యక్షుడు అంబటి శివకుమార్, 52వ వార్డు అధ్యక్షుడు ఘంటసాల శ్రీ కృష్ణ, కారుమంచి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ బ్యాగులను నిషేధించాలి!

★అఖిల కర్ణాటక పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానుల సేవా సంఘ్

శతఘ్ని న్యూస్: ప్లాస్టిక్ సంచుల వాడకం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ప్లాస్టిక్ బ్యాగులను నిషేధించాలని రాష్ట్ర అధ్యక్షుడు మురళీగౌడ్, కోలారు జిల్లా అధ్యక్షుడు ఎన్వీ మంజునాథ్ ఆదేశాల మేరకు కోలారు జిల్లా శ్రీనివాస్‌పూర్ మున్సిపాలిటీకి వినతిపత్రం అందించి, మెగా అభిమానులు క్లాత్ బ్యాగులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమానుల సంఘం, శ్రీ రామ్ గౌడ్, ఆదర్శ్ ఎన్ఎస్ ప్రసాద్ సందీప్ పాల్గొన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శుక్రవారం, 28 ఫిబ్రవరి 2025







## ఎమ్మెల్సీ ఓటుహక్కు వినియోగించుకున్న తోట సుధీర్



శతఘ్ని న్యూస్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కాకినాడలో పి ఆర్. ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలోగల 119 పోలింగ్ బూత్ నందు కుటుంబ సమేతంగా కలిసి ఓటుహక్కును వినియోగించుకున్న రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ మరియు కాకినాడ సిటీ జనసేన పార్టీ అధ్యక్షులు తోట సుధీర్.

## పేరాబత్తుల రాజశేఖర్ గెలుపు కొరకు కష్టపడిన వారికి ధన్యవాదములు



శతఘ్ని న్యూస్: పోలవరం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపు కొరకు కష్టపడినటువంటి ప్రతి 7 మండలాల జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ, భారత జనతా పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, పంచాయతీ గ్రామ నాయకులు, కార్యకర్తలకు, బూత్ ఇన్చార్జులు, ఏజెంట్లుకు, గెలుపు కోసం కష్టపడినటువంటి ప్రతి ఒక్కరికి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## నంది వాహనంపై శ్రీ సోమస్కందమూర్తి కటాక్షం

శతఘ్ని న్యూస్: తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి శ్రీ సోమస్కంధమూర్తి నంది వాహనంపై కటాక్షించారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. కైలాసంలో మెడలో మువ్వలదండలతో, కాళ్లకు గజ్జెలతో మనోహరాకారంతో, బంగారుకొమ్ములతో అలరారే నంది భవుడికి నిత్యవాహనం. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ దేవేంద్ర బాబు, ఏఈఓ సుబ్బరాజు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.



## దువ్వాడా నోరు అదుపులో పెట్టుకో..!

*జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను
*జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు ఏపీఐఐసీ చైర్మన్ మండలి రాజేశ్

శతఘ్ని న్యూస్: వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తీరును రాష్ట్ర ప్రజలు గ్రహిస్తూనే ఉన్నారని జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. డిప్యూటీ సీయం పవన్ కళ్యాణ్ పై, కూటమి ప్రభుత్వంపై దువ్వాడ చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. గురువారం తన నివాసంలో ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేశ్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దువ్వాడ శ్రీనివాస్ అనుచిత వ్యాఖ్యలపై దుమ్మెత్తిపోశారు. పవన్ కళ్యాణ్ గారికి నెల నెలా రూ. యభై కోట్లు ముడుపుల రూపంలో వస్తున్నాయంటూ శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని అన్నారు. నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లడితే సహించబోమని చెప్పారు. నిరాధారమైన ఆరోపణలు చేస్తే జనసైనికులు, వీరమహిళలు దువ్వాడను శ్రీకాకుళం సముద్రంలో కలిపేస్తారని హెచ్చరించారు. దువ్వాడ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ పవన్ కళ్యాణ్ గారిని విమర్శించే స్థాయా నీది? అంటూ ప్రశ్నించారు. ఆయన మీద నమ్మకంతో ప్రజలు జనసేన పార్టీని ఆదరించి 21కి 21 సీట్లు ఇచ్చారని అన్నారు. పవన్ గారు అర్జునుడు లాంటివాడని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలన్నీ అందిస్తుందని ఉదయభాను స్పష్టం చేశారు. ఇంకా ప్రభుత్వానికి నాలుగు సంవత్సరాలకు పైగానే సమయం ఉందని.. సూపర్ సిక్స్ ను తప్పక అమలు చేస్తుందని ఘంటాపథంగా చెప్పారు. ఇప్పటికే పింఛను, ఏడాదికి మూడు సిలిండర్లను ఇస్తోందని ఆయన గుర్తుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పరిపాలన దక్షత, పవన్ కళ్యాణ్ గారి సహకారం, బీజేపీ ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని అన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేశ్ మాట్లాడుతూ.. దువ్వాడ శ్రీనివాస్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. యూట్యూబ్ లో రీల్స్ చేసుకునేవాడివి నీకెందుకు రాజకీయాలంటూ ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా రాదని తెలిసి కూడా హడావిడి చేస్తున్న దువ్వాడకు ఎమ్మెల్సీ ఇచ్చిన దరిద్రపు ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని విమర్శించారు. మరోసారి పవన్ కళ్యాణ్ గారిపై, కూటమి ప్రభుత్వంపై అవాకులు చవాకులు పేలితే రోడ్డు మీద కూడా తిరగనివ్వబోమని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ కొలగాని రాము, మైనారిటీ నాయకులు షేక్ సత్తార్, ఏపీ బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరి ప్రహ్లాద్, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఈమని కిషోర్, నాయకులు ఆవాల భవానీ ప్రసాద్, ఎస్సీ నాయకులు అన్నెపాక నరసింహారావు, ఇరుగు రవీంద్ర, మాజీ కౌన్సిలర్ చారుగుండ్ల కొండ, న్యాయవాది సామినేని రాము, వజ్రాల శిరీష, మేదూరి వెంకటాద్రి(బబ్లూ) తదితరులు పాల్గొన్నారు.




## రంకిరెడ్డి కాశీ కుటుంబానికి ప్రెస్ క్లబ్ సభ్యుల పరామర్శ



శతఘ్ని న్యూస్: అమలాపురం: విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు రంకిరెడ్డి కాశీ విశ్వనాధం ఇటీవల గుండె పోటుతో కన్ను మూశారు. కాశీ కుమారులను, ఆయన సోదరులను కుటుంబీకులను అమలాపురం ప్రెస్ క్లబ్ సభ్యులు పరామర్శించి, ప్రగాఢ సాను భూతి తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండేపూడి సత్య నారాయణ, కోశాది కారి గారపాటి పండుబాబు, జర్నలిస్టులు కనకాల దొర బాబు, సి హెచ్. సుబ్రహ్మణ్యంలు వున్నారు.

## ఎమ్మెల్సీ ఓటు వినియోగించుకున్న ఎం.ఎల్.ఎ చిర్రి బాలరాజు



శతఘ్ని న్యూస్: ఏలూరు జిల్లా, జీలుగుమిల్లి – జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూత్ నందు ఎం.ఎల్.ఎ ఓటు వినియోగించుకున్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 28 ఫిబ్రవరి 2025




## ఏం అర్హతతో పవన్ కళ్యాణ్ ను విమర్శించావు?




★కొరముట్ల శ్రీనివాసులును సూటిగా ప్రశ్నించిన తాతంశెట్టి నాగేంద్ర

శతఘ్ని న్యూస్: ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటి నుంచి మీ మతిభ్రమించిందా, కుయ్ కుయ్యమనే సైరన్ పోవడంతో నీవు ఏం చేస్తున్నావు అర్థం కావడం లేదా అంటూ.. జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు సూటిగా ప్రశ్నించారు. గురువారం మండల కేంద్రమైన చిట్వేలి జనసేన కార్యాలయంలో జనసేన మండల నాయకుడు మదాసు నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ఓబులవారిపల్లి మండలం వై కోట సమీపంలోని శేషాచలం అడవుల్లో జరిగిన ఏనుగుల దాడి ఘటనపై కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడిన తీరును ఆయన తప్పు పట్టారు. ప్రభుత్వ తప్పిదం వల్లే ఏనుగులు సంచరించాయన్నడం విజ్ఞత కోల్పోయి మాట్లాడడమేనన్నారు. ఏనుగులు వాటి ఇష్టమైన చోట సంచరిస్తాయని అది ప్రభుత్వ తప్పిదం ఎలా అవుతుందని ప్రశ్నించారు. సంఘటన జరిగిన కొన్ని గంటల్లోనే ఎక్స్గ్రేషియాను బాధిత కుటుంబాలకు అందించిన ఘనత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి దక్కుతుందని. ఆ విషయంలో వైసిపి నాయకులు గానీ మాజీ ముఖ్యమంత్రి జగన్ గాని సాటిగా నిలవలేరన్నారు. సంఘటన జరిగిన వెంటనే అసెంబ్లీ సమావేశాల నుంచి కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ను పంపించి వేశారన్నారు. వాస్తవాలు తెలుసుకున్న తర్వాతనే ఆయన అసెంబ్లీలో మాట్లాడారని చెప్పారు. పవన్ కళ్యాణ్ మాటల్లో ఎక్కడ ఎవరిని నిందించే విధంగా లేదన్నారు. సాధారణంగా అడవుల్లోకి అటవీశాఖ అధికారుల అనుమతితోనే వెళ్ళవలసి ఉందని. అలా కాకుండా అడ్డదారిన వెళ్లడం ఎర్రచందనం కేసుల్లో నిందితుడుగా ఉన్న రాజశేఖర కారణంగానే ఆ దారిన వెళ్లి ఉంటారని. పవన్ కళ్యాణ్ చెప్పారు అన్నారు. దాన్ని కొరముట్ల శ్రీనివాసులు రాజకీయం చేయడం తగదన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణా వైసిపికి పేటెంట్ అని విమర్శించారు. అభం శుభం తెలియని ఎస్టీలు అని కొరముట్ల మాట్లాడడం తగదు అన్నారు. తాను అన్నేళ్ళు ఎమ్మెల్యేగా పనిచేసి ఎంతమంది ఎస్టీలకు మేలు చేశారు. ఎన్ని ఎస్టీ కాలనీలకు రోడ్డు వేయించారు. లెక్క చెప్పాలని నాగేంద్ర నిలదీశారు. ఎమ్మెల్యేగా గెలిచిన ఏడు నెలల్లో అరవ శ్రీధర్ చరిత్ర సృష్టించారన్నారు. తమ నాయకుడితో మాట్లాడి గంటల వ్యవధిలోనే ఎక్స్గ్రేషియన్ మంజూరు చేయించిన ఘనత శ్రీధర్ కే దక్కుతుందన్నారు. ముక్కారూపానందరెడ్డి కుటుంబాన్ని విమర్శించడం తగదన్నారు. వారు బాధితుల పక్షాన నిలిచి మృతులకు 1.లక్ష రూపాయల ప్రకారం అంత్యక్రియలకు 20వేల ప్రకారం ఇంటికి వెళ్లి అందించారన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని, హితవు పలికారు. అభివృద్ధిపై సద్విమర్శలు చేస్తే స్వీకరిస్తామన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు జోగినేని మని, పగడాల వెంకటేశు, మాదాసు నరసింహులు, మద్దెల వెంకటసుబ్బయ్య పగడాల చంద్రశేఖర్ సుధీర్ రెడ్డి, మద్దూరు మన్మధ, షేక్ రియాజ్ మాదాసు శివ పగడాల శివ, గుర్రంకొండ మనీ పెద్దం గారి సాయి కొనిశెట్టి శివ కడుమూరు సుబ్రహ్మణ్యం సువారపు నాగేశ్వరరావు దండు రమేష్ సువ్వారపు హరి ప్రసాద్ ఆనందల సాయి పవన్ రాజు మలిశెట్టి ప్రణీత్ మాదినేని రాజా సింగనమల శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలను పరిశీలించిన గిరడ అప్పలస్వామి

శతఘ్ని న్యూస్: ఉత్తరాంధ్ర, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలను రామభద్రపురం, బొబ్బిలి, బాడంగిలో బొబ్బిలి శాసనసభ్యులు ఆర్.వి.ఎస్.కె.కె రంగారావు (బేబీనాయన) తో కలిసి బొబ్బిలి జనసేన పార్టీ ఇంచార్జి గిరడ అప్పలస్వామి పరిశీలించడం జరిగింది.



## రాజన్న ఆధ్వర్యంలో వైభవోపేతంగా మహాశివరాత్రి వేడుకలు



ఆధ్యాత్మిక భావనతో పులకించిన భక్తజనం

శతఘ్ని న్యూస్: ప్రతి సంవత్సరం కొత్తకోట గ్రామంలో రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న మహాశివరాత్రి వేడుకలు ఈ సంవత్సరం కూడా అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సంవత్సరం మట్టితో తయారుచేసిన ఆదియోగి విగ్రహంతో పాటు ఐసు బ్లాక్స్ తో ప్రత్యేకంగా తయారుచేసిన శివలింగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది దంపతులు ఏకవార మహాన్యాస పూర్వక రుద్రాభిషేకంలో పాల్గొన్నారు. అలాగే పలు సాంస్కృతి కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి. భక్తులు ఈ కార్యక్రమం నిర్వహన పట్ల మహాశివరాత్రిఏర్పాట్లు పట్ల వారి సంతోషాన్ని వ్యక్తపరచారు. భవిష్యత్తులో కూడా ఆ పరమశివుని అనుగ్రహంతో మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఈ ప్రాంతంలో చేపడతావని రాజన్న ఫౌండేషన్ చైర్మన్ పివిఎస్ఎన్ రాజు అన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత

శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం రాజంపేట పట్టణం నందు గల ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ నందు బండ్ల నాగరాజు, జగదీష్, మహేష్ ల ఆధ్వర్యంలో రాజంపేట ప్రిమియర్ లీగ్ – ఆర్ పి ఎల్-2025 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.

ఈ టోర్నమెంట్ కు రెండవ బహుమతిని మరియు ప్రైజ్ మనీని రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు ప్రకటించగా గురువారం జనసేన నాయకులు యల్లటూరు శివరామ రాజు గెలుపొందిన విజేతలకు బహుమతిని ప్రైజ్ మనీని అందించి క్రీడాకారులను అందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, జనసేన పట్టణ నాయకులు మావిళ్ల రవి, పలుకూరి శంకర్, నీటిసంఘం అధ్యక్షుడు నారదాసు రామచంద్ర, మౌల రాజంపేట ఎన్డీఏ కూటమి తెలుగుదేశంపార్టీ నాయకులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా గుంతకల్లప్ప [బీరప్ప] స్వామి రథోత్సవం



★వేలాది మంది భక్తజనులు, కురువ సంగీయులు మధ్య ఉరకలేసే ఉత్సాహంతో సాగిన రమణీయ రథోత్సవం..

శతఘ్ని న్యూస్: గుంతకల్ పట్టణం, మహాశివరాత్రి సందర్భంగా కురువ సంఘం అధ్యక్షులు సోమశేఖర్, ఉపాధ్యక్షులు కనకవీటి రామప్ప, టిడిపి మాజీ కౌన్సిలర్ కురువ శివన్న, టిడిపి నాయకులు కనకవీటి మోహన్, గుంతకల్ చిరంజీవి యువత అధ్యక్షుడు కురవ పాండు కుమార్ ల ఆత్మీయ ఆహ్వానం మేరకు గుంతకల్లప్ప స్వామి రథోత్సవ కార్యక్రమంలో కూటమి నాయకులతో కలిసి ముఖ్య అతిథులుగా వాసగిరి మణికంఠ మరియు గుమ్మనూరు నారాయణ, విశిష్ట అతిథిగా సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ దేవరగుడి జగదీష్ పాల్గొన్నారు. అనంతరం బీరప్ప స్వామి దేవాలయంలో కూటమి ప్రభుత్వంలో ప్రజల సుభిక్షంగా మెలగాలని ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత వేలాది భక్తజనుల మధ్య సర్వాంగ శోభితంగా అలంకరించిన రథాన్ని ప్రారంభించారు. ఈ రథాన్ని "కదిలివచ్చే ఆలయంగా" విజ్ఞులు అభివర్ణించారు. పాత గుంతకల్ పురవీధుల్లో వేలాది మంది భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి (జనసేన, తెలుగుదేశం, బిజెపి) నాయకులు, కురుబ సంగీయులు, భక్తజనులు వేలాదిగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న తిరుపతి అనూష

శతఘ్ని న్యూస్: విజయవాడ: ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ నియోజకవర్గం ఎన్నికల్లో జనసేన పార్టీ మహిళా నాయకురాలు తిరుపతి అనూష మరియు జనసేన పార్టీ నాయకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. విజయవాడలోని ఓటింగ్ కేంద్రానికి చేరుకుని ఆమె ఓటు హక్కును ఉపయోగించారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ.. విద్యావంతులైన గ్రాడ్యుయేట్ ఓటర్లు సమాజ మార్పులో కీలక పాత్ర పోషించాలని, ప్రజాస్వామ్యంలో తమ హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రజాసేవకు అంకితమై పనిచేసే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎన్నికల సందర్భంగా ప్రజలు తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని, ఇది మంచి నాయకత్వాన్ని ఎంచుకునే అవకాశమని తిరుపతి అనూష అన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 28 ఫిబ్రవరి 2025



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 28 ఫిబ్రవరి 2025




## జాతీయ స్థాయిలో జర్నలిస్టులు, నాన్ జర్నలిస్ట్స్ సమస్యలకు ప్రధాని మోదీ జోక్యం చేసుకోవాలి




★ఏ ఐ ఎన్ ఎఫ్, సి డబ్ల్యూ సి కూచిపూడి సమావేశం విజ్ఞప్తి.
★ఏ పి జే యూ 35 వ వార్షికోత్సవాన్ని ప్రారంభించిన మండలి బుద్ధ ప్రసాద్

శతఘ్ని న్యూస్: జాతీయ స్థాయిలో జర్నలిస్ట్స్ మరియు నాన్ జర్నలిష్టుల వృత్తి స్వేచ్ఛకు సర్వీస్ నిబంధనలు అడ్డంకిగా వున్నాయని, వాటి సవరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని అల్ ఇండియా న్యూస్ పేపర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఏ ఐ ఎన్ ఈ ఎఫ్ ) జాతీయ కార్యవర్గ సమావేశం (సి డబ్ల్యూ సి) ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కోరింది. ఆంధ్రప్రదేశ్ లోని ప్రముఖ కూచిపూడి నృత్య కేంద్రం కూచిపూడిలోని ఎస్ ఎస్ ఎల్ కన్వీన్షన్ సెంటర్ లో రెండు రోజులపాటు జరిగింది. ఏ ఐ ఎన్ ఈ ఎఫ్ సెంట్రల్ వర్కింగ్ కమిటీ సమావేశం ఆమోదించిన తీర్మానాలను జాతీయ సీనియర్ ఉపాధ్యక్షుడు చలాది పూర్ణచంద్ర రావు నేడిక్కడ విడుదల చేశారు. ప్రస్తుతం అమలులో వున్న వర్కింగ్ జర్నలిస్ట్స్ మరియు నాన్ జర్నలిస్ట్స్ మిస్లేనియస్ యాక్ట్ 1955 ని రద్దుచేసి కొత్త చట్టం తేవాలని, ప్రస్తుతం సాగుతున్న కొత్త వేతన సవరణ చట్టం తెచ్చే ప్రక్రియను వేగవంతం చెయ్యాలని తద్వారా జర్నలిస్ట్స్, నాన్ జర్నలిస్ట్స్ ల ఆర్థిక పరిస్థితి పెరిగి వారి జీవన ప్రమాణము మెరుగయ్యేలా చూడాలని సమావేశం తీర్మానించినట్లు పూర్ణచంద్ర రావు తెలిపారు. కొన్ని మీడియా హౌస్ మేనేజ్మెంట్ లు పూర్వంలా కనీసం కాంట్రాక్టు పద్ధతికూడా కాకుండా నేరుగా మీడియా హౌస్ మేనేజ్మెంట్లతో ఏమాత్రం సంబంధము లేకుండా థర్డ్ పార్టీ మధ్యవర్తిత్వం ద్వారా నియామకాలు చేస్తూ వేతన సిఫార్సులు అమలు చెయ్యకుండా లేబర్ చట్టానికి దొరకకుండా జాగ్రత్తపడుతున్నాయని వాటిని నిరోధించేలా చర్యలు తీసుకోవాలని సమావేశం కోరింది. నూతన వెజ్ బోర్డు సిఫార్సులు వచ్చేవరకు కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ జోక్యం చేసుకుని కనీసం 2011 లో అందించిన వేజ్ బోర్డు సిఫార్సులను పునరుద్ధరించి, వెంటనే అమలు చేసైనా జర్నలిస్టులు, నాన్ జర్నలిష్టుల పడిపోయిన జీవన ప్రమాణాలు మెరుగు పర్చాలని, అలాగే తీవ్రంగా పెరిగిన నిత్యావసర సరుకుల కొనుగోలు శక్తి మెరుగయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ కి సమావేశం ఏకగ్రీవం గా విజ్ఞప్తి చేసింది.

ఈ సమావేశంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ చలాది పూర్ణచంద్ర రావు, జనరల్ సెక్రటరీ వి. బాలగోపాలన్ తో పాటు అస్సాం, వెస్ట్ బెంగాల్, ఒరిస్సా, తమిళనాడు, న్యూ ఢిల్లీ, కేరళ, గుజరాత్లతో పాటు ఇతర రాష్ట్రాలనుండి సి డబ్ల్యూ సి సభ్యులు హాజరైయ్యారు. కాగా తొలిరోజు ఏ పి జే యూ 35 వ వార్షికోత్సవం లోకి ప్రవేశించిన సందర్భంగా జరిగిన సభలో ఏపీజే యూ గౌరవాధ్యక్షులు, మాజీ మంత్రి, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ ఏపీజేయూ జెండా ఊపి 35 వ వార్షికోత్సవాన్ని ప్రారంభించి అనంతరం తన అధ్యక్షోపన్యాసంలో జాతీయస్థాయిలో జర్నలిస్టులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రస్తుతం పత్రికా రంగానికి ఎలక్ట్రానిక్ ప్రసారమాధ్యమాలు, సోషల్ మీడియా, ఫేస్ బుక్ సవాలుగా మారాయని అభిప్రాయపడ్డారు. శాస్త్ర సాంకేతిక రంగాన్ని సరైన మార్గంలో వినియోగిస్తూ మలచాలని పేర్కొంటూ. సమాజంలో వివిధ రంగాలు విలువ కోల్పోయాయని ఇలాంటి క్లిష్ట సమయంలో తిరిగి విలువలు కాపాడే శక్తి పత్రికా రంగానికి మాత్రమే ఉందని స్పష్టం చేశారు. కొన్ని పత్రికలు వారికి మాత్రమే అనుకూలమైన వార్తలను ప్రచురిస్తూ పాఠకులను, ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నాయని వాపోయారు. ముఖ్యంగా సమాజంలో నిష్పక్షపాతంగా నిర్మొహమాటంగా వున్నది ఉన్నట్లు సమాచారం అందిస్తున్న గ్రామీణ విలేకరులు పలువురికి సరైన గుర్తింపు లభించడం లేదని ఆవేదన చెందారు. చరిత్ర గల ప్రాంతమైన దివిసీమలోని ప్రముఖ నాట్య కళా కేంద్రం కూచిపూడికి జాతీర్య స్థాయిలో పలు రాష్ట్రాల నుంచి తరలివచ్చిన నేతలకు బుద్ధప్రసాద్ అభినందనలు తెలిపారు. మొవ్వ రోడ్ ఎస్ ఎస్ ఎల్ కన్వర్బన్ హాల్లో కొనసాగిన ఈ కార్యక్రమానికి యూనియన్ ప్రధాన కార్యదర్శి సలాది పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో గడచిన దశాబ్దంగా ఏపీజే యూ గౌరవాధ్యక్షులుగా వున్న మండలి బుద్ధ ప్రసాద్, యూనియన్ శ్రేయోభిలాషులు పి ఎస్ ఆర్ హౌసింగ్ అధినేత డాక్టర్ పి ఎస్ రావు, ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాసరావు, మొవ్వ ఏఎంసీ మాజీ చైర్మన్, పారిశ్రామికవేత్త, ఎస్ ఎస్ ఎల్ కన్వెన్షన్ సెంటర్ అధినేత చీకటి మర్ల శివరామ ప్రసాద్, ఏ పీజే యూ కోశాధికారి ఆర్ డి ప్రసాద్ కూచిపూడి గ్రామ సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి లను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో పాల్గొనేందుకు హాజరైన సి డబ్ల్యూ సి ప్రతినిధులు, ఏపీజే యూ ప్రతినిధులు, ఆహ్వానితులు కూచిపూడి లోని శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళాపీఠం, రవి ప్రకాష్ సిలికాన్ ఆంధ్ర సంజీవినివైద్యాలయాన్ని సందర్శించి వాటి విశేషాలు తెలుసుకొని సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రారంభ సభకు ముందు కూచిపూడి శ్రీ సిద్దేంద నాట్య కళాపీఠం ఇంచార్జి ప్రిన్సిపాల్ పసుమర్తి బాలకృష్ణ ఆధ్వర్యంలో ప్రదర్శించిన మోహిని భాస్మాసుర నృత్య నాటకం, ఇతర అంశాలు తమకు సంభ్రమాశ్చర్యలు కలిగించాయన్ని వివిధరాష్ట్రలకు చెందిన ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమావేశాలు విజయవంతంగా నిర్వహించటములో యూనియన్ కి అండదండలిస్తున్న స్పాన్సర్లు, యావత్ కార్యక్రమం తమ భుజస్కాంధాలపై మోసి విజయవంతం చేసిన శ్రేయోభిలాషులు కోనేరు ఆనంద్, బెల్లంకొండ వెంకటేశ్వర రావు, రంగావలి లకు ఏపీజే యూ ప్రధాన కార్యదర్శి పూర్ణచంద్ర రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏపీజేయూ అదనపు ప్రధాన కార్యదర్శి జి ఎన్ రావు (పండుబాబు) సీనియర్ నాయకులు తూము పార్థసారధి, ఫాల్గొన్నారు.

## శ్రీ మకర లింగేశ్వర స్వామి లింగం అద్భుతం: వాసగిరి మణికంఠ

శతఘ్ని న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా గుంతకల్ పట్టణం, వాల్మీకి నగర్ జనసేన శ్రేణుల ఆత్మీయ ఆహ్వానం మేరకు సరస్వతీ విద్యా మందిర్ స్థానిక రైల్వే బ్రిడ్జ్ దగ్గర వెలిసిన శ్రీ శ్రీ శ్రీ మకర లింగేశ్వర స్వామిని ప్రత్యేకంగా దర్శించుకున్న గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయబాధ్యుడు వాసగిరి మణికంఠ. అనంతరం ఆయన గౌరవ ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల శ్రీ పవన్ కళ్యాణ్ ఆరోగ్యం మరియు కూటమి ప్రభుత్వంలో ప్రజలందరికీ మంచి జరగాలని లింగార్చన చేసి అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, కార్మికులు ఎంతో శ్రమించి వారి సృజనాత్మకతతో రూపుదిద్దిన మహా శివలింగం అద్భుతం అని నిర్వాహకులను, కార్మికులను అందరినీ పేరుపేరునా అభినందించారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం ద్వారా స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సహకారంతో శ్రీ మకర లింగేశ్వర స్వామి అనుగ్రహంతో ఆలయా ధూప దీప నైవేద్యానికి, దేవాలయం అభివృద్ధికి తోడ్పాటును అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వాల్మీకి నగర్ కాలనీవాసులు, రాడ్ బెండర్ కార్మికులు మరియు దేవాలయ కమిటీ సభ్యులు భి . సుధాకర్, కావాలి బంగారు నాయుడు , భి. సుధాకర్, భి. లక్ష్మణ్, కావాలి జనార్ధన్ నాయుడు, బొగేశ్, పూజారి మల్లయ్య, ఎంపి తేజేశ్వర్, వాల్మీకి రంగా జనసేన పార్టీ జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్ జనసేన సీనియర్ నాయకులు కసాపురం నందా, గాజుల రాఘవేంద్ర, కథల వీధి అంజి, సుబ్బయ్య, అమర్, విజయ్ మైనార్టీ నాయకుడు దాదు, లారెన్స్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## మదనపల్లిలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



శతఘ్ని న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా బుధవారం సిటిఎం రోడ్ లో గల శ్రీ మంజునాథ స్వామి ఆలయం వద్ద పట్టణ అధ్యక్షుడు జగదీష్ బాబు నాయిని ఆధ్వర్యంలో మదనపల్లి యువ నాయకులు హరిహరన్ సుమారు 500 మందికి పైగా అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మదనపల్లి జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ.. ఆ పరమశివుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, ప్రజలందరూ అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు.. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సీఐ రాజేంద్ర, రిటైర్డ్ హెడ్మాస్టర్ సోమశేఖర్, కుమార్ రాయల్, లతీఫ్, అశోక్, సోను, నవాజ్, ఉమా, హర్ష, సత్య, దినకరచౌదరి, పునీత్ చౌదరి, రియాన్, సుహేల్, భాను, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోసాని అరెస్ట్ సభబే: వెంకటేష్



శతఘ్ని న్యూస్: గత ప్రభుత్వంలో ఈ పోసాని కృష్ణ మురళి అనే వ్యక్తి మీడియా ముందు ఇష్టానుసారంగా పవన్ కళ్యాణ్ గారిపై ఆయన భార్య పిల్లలపై అలాగే చంద్రబాబు లోకేష్ గారిపై సభ్యసమాజం తల దించుకునేల నీచమైన భాషతో అనేకమార్లు మాట్లాడాడు కాబట్టే సుమరు 6చోట్ల అతనిపై కేసులు నమోదు అయ్యి బుధవారం రోజున అరెస్ట్ చేసారు. రాజకీయాల్లో పాలసీలపై విమర్శ ప్రతి విమర్శలు ఉండాలి కానీ గత ప్రభుత్వంలో కొందరు భూతులు మాట్లాడి ఇప్పుడు జైలు పాలు అవుతున్నారని తెలిపారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 28 ఫిబ్రవరి 2025




## సానా వెంకటలక్ష్మి వైద్యానికి సి.ఎమ్.ఆర్.ఎఫ్. ఫండ్

శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గం: చిత్రాడ గ్రామానికి చెందిన సానా దుర్గా వెంకటలక్ష్మి అనే యువతి కొన్నేళ్లుగా తకయాసు ఆర్థరైటిస్ తో బాధపడుతున్నారు. ఈ వ్యాధికి వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక ఇబ్బందులుపడుతున్న విషయం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి వచ్చింది. పవన్ కళ్యాణ్ తక్షణమే స్పందించి సానా దుర్గా వెంకటలక్ష్మి వైద్యానికి సి.ఎమ్.ఆర్.ఎఫ్. నుంచి రూ.7 లక్షల ఎల్.ఓ.సి. మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన పత్రాలను గురువారం మధ్యాహ్నం వెంకటలక్ష్మి సోదరుడు ఆదిత్యకు శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ అందజేశారు. ఆదిత్య మాట్లాడుతూ “ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు చొరవ చూపడంతో ఎల్.ఓ.సి. వచ్చింది. మా కుటుంబం తరపున కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాము” అన్నారు.

## చంద్రమౌళీశ్వర స్వామికి ఎం.ఎల్.ఎ చిర్రి బాలరాజు ప్రత్యేక పూజలు

శతఘ్ని న్యూస్: శ్రీ బాల త్రిపుర సుందరి సమేత చంద్రమౌళీశ్వర స్వామి వారి దేవస్థానం-జీలుగుమిల్లి నందు నూతన శివ ఆలయం నిర్మాణం సకాలంలో పూర్తవ్వాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు.









## బోనం పాపారావు మరణం బాధాకరం: రాయపూడి

శతఘ్ని న్యూస్: కృష్ణాజిల్లా, అవనిగడ్డ నియోజకవర్గం, నాగాలంక మండలంలోని నాగాయలంక పట్టణంలో ఉన్న జనసేన పార్టీ నాయకులు, నాగాయలంక మండల ఉపాధ్యక్షులు బోనం పాపారావు బుధవారం అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరం. పాపారావు గారు మొదటి నుండి పాపారావు గారి కుటుంబం జనసేన పార్టీకి అండగా ఉంటూ ఈ రోజున ఆయన లేరు అనే విషయం జీర్ణించుకోలేని విషయం, దాదాపుగా పాపారావు గారి కుమారుడు బోనం చిరుగోపి నాయుడు మొదటి నుండి పవన్ కళ్యాణ్ గారి వీరాభిమాని, 2014 నుండి వారి కుమారుడు జనసేన పార్టీ జెండా పట్టుకుని జనసేన పార్టీకి ఎంతో సేవ చేసినటువంటి వ్యక్తి. ఆయన ఉద్యోగరీత్యా హైదరాబాదు వెళ్లి స్థిరపడటం వల్ల, ఆ బాధ్యతను పెద్దలు, గౌరవనీయులు, మేమందరం బాబాయి అని పిలుచుకునే వ్యక్తి జనసేన పార్టీ నాగాలంక మండలానికి ఉపాధ్యక్షులుగా పదవి తీసుకుని పార్టీకి చనిపోయే వరకు పనిచేసిన వ్యక్తి. అవనిగడ్డ నియోజకవర్గంలో రెండు ప్రధాన పార్టీలు ఉన్నప్పుడు జనసేన పార్టీ వార్డు నెంబర్ గా నిలబడి ఓడిపోయినప్పటికీ ప్రజల పక్షాన ప్రజా సమస్యల కొరకు నిరంతరం పనిచేసిన వ్యక్తి. పాపారావు గారి లాంటి వ్యక్తి పెద్దగా చదువు లేకపోయినప్పటికీ, వేదికలెక్కి మాట్లాడక పోయినప్పటికీ, పవన్ కళ్యాణ్ గారి మీద అభిమానంతో వారి కుమారుడు చూపించిన మార్గంలో జనసేన పార్టీకి కృషి చేసిన బాబాయిని ఎప్పటికీ మర్చిపోలేం. ఎందుకంటే ఆయన ఆరోగ్యం బాగోకపోయినా ఎమ్మెల్సీ ఎలక్షన్లో ఆయన వంతు కృషి నాగాలంక మండలంలో చేసినటువంటి వ్యక్తి. ఎమ్మెల్సీ ఎలక్షన్స్ అయిన తర్వాత డాక్టర్ గారికి చూపించుకుంటాను అని చెప్పి మా అందరి మధ్య నుండి దూరం అవటం అనే విషయం కన్నీళ్లు తెప్పిస్తుంది. నీతి నిజాయితీ కలిగిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిని స్ఫూర్తిగా చేసుకుని ముందుకు నడుస్తూ, 2024లో అవనిగడ్డ నియోజకవర్గంలో కూటమి సహకారంతో జనసేన పార్టీ తరఫున గౌరవనీయులు శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ గారి విజయం కోసం, అదే విధంగా పార్లమెంట్ సభ్యులు బాల సౌరి గారి విజయం కోసం కృషిచేసి, పార్టీని గెలిపించడంలో నాగాయలంక మండలంలో జనసేన పార్టీ తరఫున రాత్రి పగలు పనిచేసే వ్యక్తిగా మా అందరి మనసుల్లో నిలిచిపోయినటువంటి వ్యక్తి పాపారావు గారు. నేటి యువతకి పాపారావు గారు జనసేన పార్టీకి చేసిన కృషి ఆదర్శంగా నిలుస్తుంది. ఆయన మరణ వార్త జనసేన పార్టీలో, అవనిగడ్డ నియోజకవర్గంలో వారి కుటుంబంలో విషాద సాయిలు మిగిల్చాయి. ఈరోజు ఉదయం బోనం పాపారావు గారి నివాసానికి వెళ్లి, ఏ పార్టీ కోసం అయితే పనిచేసి ప్రాణాలర్పించారో ఆ పార్టీ తరఫున, జనసేన జెండాని ఆయనపై కప్పి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. నియోజకవర్గ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరావు, ఉమ్మడి కృష్ణా జిల్లా అధికారప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ రావు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయనకు ఘనమైనటువంటి నివాళులు అర్పించడం జరిగింది. ఆయన అంతిమయాత్రలో నాగాయలంక జనసేన పార్టీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు నడుమ సాగనంపడం జరిగింది. పార్టీ కోసం ఎనలేని కృషిచేసిన పాపారావు కుటుంబానికి జనసేన పార్టీ తరఫున సానుభూతి తెలియజేయడం జరిగింది. వారి కుమారుడు గోపి నాయుడుకు అండగా నిలిచి ధైర్యం చెప్పడం జరిగింది. నిజంగా పాపారావు గారి జ్ఞాపకాలు ఎప్పటికీ మర్చిపోలేనివి అనేక పోరాటాలలో, అనేక ప్రజా సమస్యల్లో జనసేన పార్టీకి అండగా నిలిచి కృషిచేసిన ఆయన యొక్క ఆశయాలను తప్పకుండా మేమందరం పాటిస్తాం, జనసేన పార్టీ ఎప్పుడు పేద ప్రజల గుండెల్లో నిలిచే విధంగా పాటుపడతాం. జోహార్ జోహార్ శ్రీ బోనం పాపారావు గారు.

